ChimataMusic.com
Patha Patala Parnasala

# ఈదురుగాలికి.. మా దొరగారికి.. ఏదో గుబులు రేగింది

చిత్రం: కటకటాల రుద్రయ్య (1978)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: జె.వి.రాఘవులు

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

ఈదురుగాలికి.. మా దొరగారికి.. ఏదో గుబులు రేగింది

ఈ చలిగాలికి.. మా దొరసానికి.. ఎదలో వీణ మ్రోగింది

హహ హహ..

హుహు హుహూ

లల లలా

హుహు హుహూ

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

తడిసిన కొద్దీ.. బిగిసిన రైక మిడిసి మిడిసి పడుతుంటే..

హూ.. నిన్నొడిసి ఒడిసి పడుతుంటే

తడిసే వగలు.. రగిలే సెగలు.. చిలిపి చిగురులేస్తుంటే

నా కలలు నిదుర లేస్తుంటే

నీ కళలు గెలలు వేస్తుంటే

ఈదురుగాలికి.. మా దొరగారికి.. ఏదో గుబులు రేగింది

ఈ చలిగాలికి.. మా దొరసానికి.. ఎదలో వీణ మ్రోగింది

లల లలా

హుహు హుహూ

హెహె హెహే

హుహు హుహూ

<u>చరణం 2:</u>

కరిగిన గుమ్మ పెదవి ఎరుపునే కౌగిలు కోరుతు ఉంటే..

నా పెదవులెర్రబడుతుంటే

తడిసి సొగసులే ఇంద్రధనస్సులో ఏడు రంగులౌతుంటే..

నా పైట కొంగులౌతుంటే

నీ హొయలు లయలు వేస్తుంటే

ఈదురుగాలికి.. మా దొరగారికి.. ఏదో గుబులు రేగింది

ఈ చలిగాలికి.. మా దొరసానికి.. ఎదలో వీణ మ్రోగింది

హహ హహ

హుహు హుహూ

హహ హహ

హుహు హుహూ

లల లలా

ChimataMusic.com
Patha Patala Parnasala